PRGI Reg No -“APTEL/26/A1193

నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....

శుభోదయం

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 46, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 06 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

# చొరబాటుదారులకు మమతా బెనర్జీ మద్దతు

## - ప్రధాని మోదీ ధ్వజం

- రాబోయే ఎన్నికల్లో బెంగాల్‌లో కాషాయ జెండా ఎగరడం ఖాయం
- అధికార పార్టీ దురాగతాలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం
- కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారు
- రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా భద్రత ఉంటుంది
- 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం



2లో

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చొరబాటుదారులకు అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా మద్దతు తెలుపుతోందని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర భద్రతను పణంగా పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రాబోయే 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత కూచ్ బిహార్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన తొలి భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. పోలింగ్ రోజున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, టీఎంసీ నాయకులు బెదిరింపులకు పాల్పడినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని

## పిక్చర్ అభీ బాకీ హై..

### సొంత పార్టీ నేతలకు రాఘవ్ చద్దా స్ట్రాంగ్ కౌంటర్



2లో

- తనపై సొంత పార్టీ నేతలు చేస్తున్న విమర్శలపై రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా తీవ్రంగా స్పందించారు
- తాను రాష్ట్రం కోసం పనిచేస్తున్నానని స్పష్టం చేశారు

## తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



2

## లచ్చమ్మ కుంట చెరువు.. హైడ్రాకు హరీష్ సవాల్

- భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా
- హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోంది
- ఈ భూములపై హైడ్రా ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు
- ఈ నెల 7న ఈ భూములపై సుప్రీంకోర్టులో విచారణ



2

హైదరాబాద్: భూముల విషయంలో పెద్దలే గద్దలుగా మారితే ఎలా అని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్ రావు. నాదర్‌గూల్ భూముల ఆక్రమణ వెనుక మంత్రి పొంగులేటి సభ్యులే ఉన్నారని ఆరోపించారు. హైదరాబాద్ నడిబొడ్డున 7000 కోట్ల భూ కుంభకోణం జరుగుతోందని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు తాజాగా మీడియాతో

## మహిళలకు భద్రత కేవలం పథకం కాదు.. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత : రాహుల్ గాంధీ

మహిళా సమస్యలను ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం

దేశవ్యాప్తంగా వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదు”



2

## తిరుమల కొండపై భక్తుల రద్దీ...

అమరావతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం నాడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు శిలాతోరణం వరకు బారులు తీరాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ విడుదల చేసిన వివరాల ప్రకారం, నిన్న శనివారం (ఏప్రిల్ 4) ఒక్కరోజే 80,841 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 33,559 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.45 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తూ, క్యూలైన్లలోని వారికి తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## కవిత కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరు?.. తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు!



2లో

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి ‘తెలంగాణ రాష్ట్ర సమితి’ (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. “పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను” అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది.

# డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం

## రాజేంద్రనగర్‌లో తెలంగాణ కొత్త హైకోర్టు... శంకుస్థాపన చేసిన సీజేఐ

- జోన్-2లో నివాస భవనాలకు శంకుస్థాపన
- “కొత్తగా నిర్మించే హైకోర్టు సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది
- ఇది మా ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు ప్రతిబింబం
- “న్యాయవ్యవస్థకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడం కార్యనిర్వాహక విభాగం బాధ్యతగా భావిస్తున్నాం




2లో

హైదరాబాద్: 2027 డిసెంబర్ నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయాల నిర్మాణాలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రకటించారు. హైకోర్టు కొత్త భవన సముదాయ నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను కూడా చేపడుతున్నట్టు చెప్పారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-II నూతన భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ గారు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి ఎస్ నరసింహ గారు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారు,



## ఇది జగన్ కొత్త ఆలోచన కాదు.. 11 ఏళ్ల క్రితమే చంద్రబాబు చెప్పారు: పట్టాభి



2లో

- సీఆర్డీఏను రద్దు చేయాలని చూసింది మీరు కాదా?
- పార్లమెంటు చట్టాన్ని రాష్ట్రం మార్చలేదు
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ‘మావిగన్’ పేరిట గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యలపై పట్టాభిరామ్ తీవ్రంగా స్పందించారు

## జగన్ పేరు కూడా అలాంటిదే - మంత్రి కొలుసు పార్థసారథి



2లో

- “ఏ నాయకుడూ చేయలేని సాహసాన్ని చంద్రబాబు చేశారు
- జగన్ ‘కంటిలో నలుసులా’, ‘రాష్ట్రానికి పట్టిన చీడపీడలా’ తయారయ్యాడు
- 2019-24 మధ్య జగన్ చెప్పిన ‘అభివృద్ధి వికేంద్రీకరణ’ నినాదం శుద్ధ అబద్ధమని పార్థసారథి స్పష్టం

అమరావతి: “గ్రామాల్లో శుభకార్యాల సమయంలో అమంగళకరమైన పేర్లు పలకకూడదని ఒక సంప్రదాయం ఉంటుంది. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ‘జగన్’ అనే పేరు కూడా అలాంటిదే” అంటూ రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ అనుసరించిన వైఖరి రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని, ఆయనొక అభివృద్ధి నిరోధక శక్తి అని ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ తన కొత్త రాజధాని ప్రతిపాదనతో రాష్ట్ర ప్రజల ముందు నవ్వులపాలయ్యారని, సొంత పార్టీ శ్రేణులే ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని అన్నారు.

జగన్... రాష్ట్రానికి పట్టిన చీడ

రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఒక గొప్ప సంబరం లాంటిదని, అలాంటి సమయంలో జగన్ ‘కంటిలో నలుసులా’, ‘రాష్ట్రానికి పట్టిన చీడపీడలా’ తయారయ్యారని

## విజయ్ కొత్త అఫిడవిట్.. వెలుగులోకి రెండు కేసులు

చెన్నై: తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న ఎన్నికల సమరం జరగనుంది. అయితే ఇంతలో టీవీకే అధినేత విజయ్ సవరించిన అఫిడవిట్ సమర్పించడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. తొలిసారి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ప్రస్తావించని రెండు కేసుల వివరాలను తాజాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించిన కొత్త అఫిడవిట్‌లో ఆయన వెల్లడించారు. మార్చి 30న తొలి నామినేషన్ వేసిన విజయ్.. ఏప్రిల్ 3న నోటరీ చేయించి, ఏప్రిల్ 4న తన ప్రతినిధి ద్వారా సవరించిన అఫిడవిట్‌ను దాఖలు చేశారు. ఇందులో చెన్నై,



2లో

## మళ్లీ కృత్రిమ వర్షం.. సక్సెస్ అయ్యేనా?



2లో

ఢిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం కురిపించేందుకు రంగం సిద్ధం

‘క్లౌడ్ సీడింగ్’ ప్రయోగాలను నిర్వహించేందుకు ఐఐటీ కాన్పూర్ సన్నాహాలు చేస్తోంది

## దేశ గమనాన్ని మార్చిన మహోన్నత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్

బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో

కొడాలి నాని ఆధ్వర్యంలో ముందుకు సాగుతాం



గుడివాడ, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాజేందర్ నగర్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 108వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జయంతి వేడుకల్లో భాగంగా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారూ. దేశ గమనాన్ని మార్చిన మహోన్నత నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ అని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు పెరిగాయని అసెంబ్లీ స్పీకర్,డిప్యూటీ స్పీకర్ వంటి కీలక పదవుల్లో ఉన్నవారు కూడా దళితులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. పేదరికం లేని సమాజం కోసం ఆయన కన్న కలలను నిజం చేసే దిశగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాలేటి చంటి,ఎం.వి నారాయణ రెడ్డి,మట్ట జాన్ విక్టర్,మెండ కిరణ్,కొంకితల ఆంజనేయ ప్రసాద్,కందుల నాగరాజు,లోయ రాజేష్,చుండూరి శేఖర్,ఆగస్త్య కృష్ణమోహన్,టీవీ రమణ కుమార్,కే నరేంద్ర,కాకోల్లు ప్రసాద్,ఎస్కే సయ్యద్,తంగిరాల మోహన్ దాస్,రేమల్లె నీలాకాంత్,ఎస్ కే బాజీ,పసలాది శేఖర్ బాబు,చింతా నాని,సిహెచ్ జోషి,చక్రి,మాదాసి వెంకటలక్ష్మి,రమేజా,మూడేళ్ల ఉమా,నిర్మల, సోనీ, సురేఖ వైయస్సార్ సిపి నాయకులు,ఎస్సీ సెల్ ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామవరప్పాడు లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

–బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ లక్ష్మీశా



విజయవాడ, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రామవరప్పాడు రింగ్ వద్ద ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర అజరామరమని కొనియాడారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చి, ఎన్నో సామాజిక అడ్డంకులను అధిగమించి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆనాటి రాజకీయ పరిస్థితుల వల్ల ఆయనకు బలం నిరూపించుకునే అవకాశం లభించలేదని, లేకపోతే దేశ ప్రధానిగా సేవలందించే అవకాశం ఉండేదని తెలిపారు. చరిత్రలో ఆయనకు కొంత అన్యాయం జరిగినప్పటికీ, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ జిల్లాలో సామాజిక న్యాయం సాధనకు కట్టుబడి ఉన్నామని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాలను ప్రోత్సహిస్తూ 'స్వర్ణాంధ్ర' మరియు 'వికసిత భారత్' లక్ష్యాల సాధనకు కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో పదో తరగతి విద్యార్థులకు 6 మార్కులు కలుపుతాం'

–హిందీకి 2, ఆంగ్లానికి 4..

–ప్రశ్నలకు సమాధానాలు రాస్తేనే తప్పైనా ఇస్తారు

–ఈ నెల 6 నుంచి మూల్యాంకనం ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడి



అమరావతి, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో హిందీ సబ్జెక్టుకు రెండు మార్కులు, ఆంగ్ల సబ్జెక్టుకు నాలుగు మార్కులు కలపాలని ప్రభుత్వ పరీక్షల విభాగం నిర్ణయించింది. హిందీ పేపర్లో ప్రశ్నలు 3, 6 బిట్లలో కింద ఇచ్చిన ఐచ్ఛికాల్లో అక్షర దోషాలు ఉన్నందున ఒక్కో మార్కు చొప్పున రెండు మార్కులు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. విద్యార్థులు ఆ ప్రశ్నలకు సమాధానాలు రాసి ఉండాలని, సమాధానం తప్పైనా మార్కులు ఇస్తామని చెప్పారు. సబ్జెక్టు నిపుణుల కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఆంగ్ల భాష సబ్జెక్టు ప్రశ్నపత్రంలో 28వ ప్రశ్న పాఠ్యపుస్తకం నుంచి కాకుండా వర్క్ బుక్ నుంచి ఇచ్చారు. అండర్లైన్ చేసిన నాలుగు పదాలకు వ్యతిరేక పదాలు రాయాలంటూ నాలుగు మార్కుల ప్రశ్న ఇచ్చారు. బ్లూప్రింట్కు వ్యతిరేకంగా ఇచ్చారంటూ ఫిర్యాదులు రావడంతో సబ్జెక్టు నిపుణుల కమిటీ పరిశీలన అనంతరం ఈ ప్రశ్నకు ఎలాంటి జవాబు రాసినా నాలుగు మార్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రెండు సబ్జెక్టులకు ఆరు మార్కులు కలపాలనే సమాచారాన్ని జిల్లా విద్యాధికారులకు పంపించారు. ఈ నెల 6 నుంచి పదో తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. ఈ నెలలోనే పది, ఇంటర్ ఫలితాలు ఈ ఏడాది ఇంటర్మీడియట్, పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలలోనే విడుదల చేయనున్నారు. పది రోజుల తేడాతో ఇవి విడుదలయ్యే అవకాశం ఉంది.ఇంటర్మీడియట్ పరీక్ష పత్రాల మూల్యాంకనం 9న ముగుస్తుంది. తర్వాత ఫలితాల విడుదల ప్రక్రియకు ఐదు నుంచి ఆరు రోజులు పడుతుంది. దీంతో ఫలితాలను ఈ నెల మూడో వారంలో (15వ తేదీ తర్వాత) విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ విద్యా మండలి కసరత్తు చేస్తోంది.పదో తరగతి ఫలితాలను ఈ నెల చివరి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. మూల్యాంకనం 6 నుంచి 15 వరకు సాగుతుంది. ఫలితాలను ప్రాసెస్ చేయడానికి 8 నుంచి 10 రోజులు పడుతుంది. ఇది పూర్తి కాగానే (25వ తేదీ తర్వాత) ఫలితాలు ఇవ్వాలని ప్రభుత్వ పరీక్షల విభాగం భావిస్తోంది.

## పెనమలూరు కొత్త దళితవాడలో ఘనంగా జగజ్జీవనరామ్ జయంతి వేడుకలు



పెనమలూరు, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 119 జయంతి సందర్భంగా ఆదివారం పెనమలూరు గ్రామం కొత్త హరిజనవాడ నందు జయంతి సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మారుపూడి ధన కోటేశ్వరావు మండల పార్టీ అధ్యక్షులు కోయా ఆనంద్ ప్రసాద్ పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో మట్ట జాను శీలం ఆదం, మేడూరు నాగరాజు, పాముల బలరాం, మంచాల పృథ్వీరాజ్, శీలం నరేష్,తోటకూర ఉదయభాస్కర్,షేక్ శీను, షేక్ సైదులు,మోర్ల నరేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## రాజానగరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరుపుకున్న క్రైస్తవులు

– కిటకిటలాడుతున్న క్రైస్తవ దేవాలయాలు..




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం సూర్యారావు పేట గ్రామంలో పెంతెకొస్తు డివైన్ వర్షిప్ సెంటర్ వ్యవస్థాపకులు జి. యేసురత్నం ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్టర్ ప్రతి హృదయంలో వికసించిన ప్రేమ పరిమళం. సమాధి తలుపులు తెరిచి దివ్యవర్చ్ స్సుతో క్రీస్తు నిలిచిన రోజు.ప్రతి హృదయములో క్రీస్తు ప్రేమ సందేశం మారుమోగుతున్న సమయం ఈరోజు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈస్టర్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మరణాన్ని జయించి తిరిగి లేచిన యేసుక్రీస్తు



మహాత్మ్య న్నీ కీర్తిస్తూ భక్తి పరవశంతో ప్రార్థనలు చేపట్టారు.మరణపు మెడలు వంచి మరణ భయం నుంచి మనిషిని విడిపించడానికి ఏసుక్రీస్తు పునరుత్థానుడయ్యాడు. ప్రస్తుతం యేరూషలేములోని యేసు ఖాళీ సమాధి క్రీస్తు పునరుత్తానికి నిలువెత్తు సాక్ష్యముగా నిలిచింది. మహిమాన్వితమైన ఆ చారిత్రిక సంఘటన మనిషికి నిరీక్షణ అపరిమితమైన ధైర్యాన్ని, నిబ్బరాన్ని ప్రసాదించింది.శుభ శుక్రవారం రోజున క్రీస్తు సిలువపై మరణించిన తర్వాత ఆ సాయంత్రం శిలువ మీద నుండి కిందకు దించి అరిమతయయి యోసేపు అనే ధనికుని సమాధి లో ఉంచారు. వాస్తవానికి యోసేపు పిలాతు దగ్గరికి వెళ్లి యేసు దేహాన్ని తనకిమ్మని అడిగాడు యోసేపు ప్రఖ్యాతిగాంచిన సన్ హెడ్రిన్ సభ్యుడు కనుక పిలాతు అతను విన్నపాన్ని మన్నించి క్రీస్తు దేహాన్ని అప్పగించాడు వాస్తవానికి యోసేపు తన కొరకు తొలిపించుకున్న రాతి సమాధిలో క్రీస్తు ప్రభువును సమాధి చేసేను. యేసు ఆ సమాధి నుండి పునరుత్థానమాయెను దీనిని ప్రజలందరూ ఈస్టర్ పండుగ జరుపుకుంటున్నారు. పండుగ అనంతరం ఈనెల 28,29,30 తారీఖులలో జరగబోయే యేసయ్య రక్షణ సువార్త ఆశీర్వాద పండుగలు వాల్ పోస్టర్లను దైవారాధన మందిర వ్యవస్థాపకులు జి.యేసురత్నం చేతుల మీదుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దైవజనులు జి.సుధాకర్ పాల్, జి.జోసెఫ్ ఫ్రాన్సిస్, సుగుణ, సునీత పాల్, జోయిస్ సంఘ విశ్వాసులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పట్టుదలతో దేశం ఉప ప్రధానిగా ఎదిగిన బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు మార్గదర్శకం

–ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్




క్రమశిక్షణ పట్టుదలతో దేశం ఉపప్రధానిగా ఎదిగిన బాబూ జగజ్జివనరామ్జీవితం నేటి యువతకు మార్గదర్శకమని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం పెనమలూరు నియోజకవర్గం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని యనమలకుదురు గ్రామంలో స్వర్గీయ బాబూ జగజ్జీవన్ రామ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్ బి. జె. ఆర్. విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు.అనంతరం తాడిగడప సెంటర్ లో జగ్జీవన్ రామ్ ,అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించి బహుజన సోదరులకు బి. జె. ఆర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధుడిగా, క్రమశిక్షణ కలిగిన దళిత నాయకుడిగా కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాలుగా ఎంపీగా మంత్రిగా బాధ్యతలు నిర్వహించి 1977 ప్రపంచ యుద్ధం సమయంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందించి,1979లో కేంద్రంలో ఉప ప్రధానిగా పని చేసిన ఏకైక దళిత



నాయకుడిగా గుర్తింపు పొంది,దేశంలో దళితులకు దిక్సూచిగా చరిత్రలో గుర్తుండిపోయే వ్యక్తిత్వం బాబూ జగజ్జీవన్ రామ్ దని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ,నేటి యువత బి . జె . ఆర్ జీవిత చరిత్రను మార్గదర్శకంగా తీసుకుని ఉన్నత స్థాయిలోలోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, పెనమలూరు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు సంగిపు రంగారావు తుమ్మల రామ్ కుమార్ అనంతనేని ఆజాద్ తమ్ము అశోక చక్రవర్తి సంపర శేఖర్ బొంగరాల అబ్రహం నర చంటి మేడసాని రత్నకుమారి భూఖ్య బిచాలి ఎడ్లపల్లి సురేష్ శేఖర్ కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బాబూ జగజ్జివనరామ్

–పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్



విజయవాడ, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డా. బాబు జగజ్జీవన్ రామ్119 వ జయంతి కార్యక్రమాలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని) ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలతో జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించారు. చిన్ని మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, ప్రజాసేవకుడిగా, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడిగా బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపూర్వమైనవి అన్నారు.సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన




చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ఆదర్శం. దేశాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గం మనందరికీ ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత. ఈ సందర్భంగా ఆయనకు మనమందరం కృతజ్ఞతాభివందనాలు తెలియజేసుకోవాలి, ఆయన స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగుదాం అన్నారు.ఈ కార్యక్రమానికి పరస కృష్ణ అధ్యక్షత వహించగా , పేరెల్లి ఎలీషా మాదిగ, లింగాల నరసింహులు మాదిగ వేల్పుల సురేష్ మాదిగ, నూక పోగు యేసు మాదిగ, జిల్లా సురేష్ మాదిగ, చప్పిడి కాశీ మాదిగ కటికల సైదులు మాదిగ, శీలం అశోక్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:చింతూరు మండలకేంద్రం లోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాబు జగజ్జీవన్ రావ్ 118 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. 19 71 లో భారత్ పాకిస్తాన్ కు యుద్ధం జరిగినప్పుడు రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని, అలాగే బంగ్లాదేశ్ విముక్తికి కారుకులయ్యారని పేర్కొన్నారు.కార్మిక శాఖ మంత్రి పౌర శాఖ మంత్రి అనేక ఉన్నతమైన పదవులను చేశారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చదలవాడ కృపాకర్,టీచర్ కోటేశ్వరరావు, హాస్టల్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## విస్సన్నపేటలో బాబ జగజ్జీవనరామ్ జయంతి వేడుకలు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) విస్సన్నపేట మండల బహుజన దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొండా రాజకుమారుర్ అధ్యక్షతన అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్యనిర్వహణలో ఈ రోజు విస్సన్నపేట అంబేత్కర్ కూడాలి నందు భారత దేశ స్వాతంత్ర సమరయోధుడు,దళితుల ఆశాజ్యోతి,భారత మాజీ ఉప ప్రధాని బాబ జగజ్జీవనరామ్117 వ జయంతి వేడుకలను 05.04.2026 తేదీ ఉదయం 9.00గం.లకు ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహాశీ వద్ద బహుజన దళిత ఐక్యవేదిక సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగజ్జీవన రామ్ విగ్రహానికి పూల మాలలతో సత్కరించి ఘన నివాళులు అర్పించడమైనది ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక అధ్యక్షులు ముత్తశీశెట్టి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కొండా రాజకుమార్,స్థానిక ఎంపీపీ గద్దల మల్లయ్య,గొర్రె లాజర్,పల్లెపం లక్ష్మయ్య,డాక్టర్ విజయ్,పిల్లి రాజేష్,లాయర్ శిరసాని ప్రకాష్,పెనుగొండ రామచంద్రరావు, నల్లంటి సూరిరాజు, ధనరాజు,అప్పికట్ల కూమార్, వెంకటస్వామి, లకుం పవన్, ముంగా జయరాజు,కోపల్లి భాస్కరరావు,పి వీరకోటి,మేడా కమలాకర్,అడిమల్లి మల్లయ్యస్వామి,శ్రీ ధనరాజు,



బూరుగు రామారావు,లకుం పవన్,రత్నాకర్,ఎలిసేల నాగేశ్వరావు, పులిపాక బాబు,కోపూరి తిరుపతి రావు,తిరుమల శ్రీనివాసరావు, బిజెఆర్ నగర్ యూత్ కళ్యాణ్,జాన్,సునీల్, కుమార్ కోచింగ్ సెంటర్ యూత్ మొదలగువారు పాల్గొని కానీ విని ఎరుగని రీతిలో ఘన నివాళులు అర్పించటం జరిగింది.

## కులం లేని సమాజ నిర్మాణమే బాబూ జగజ్జివన రామ్ ధ్యేయం

–పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన, ఏప్రిల్ 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పెడన మండలం నడుపూరు గ్రామం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి నందిగామ పంచాయతీ దావోజిపాలెం గ్రామం వరకు వచ్చిబాబు జగజ్జివన్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకల్లో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కులం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగజీవన్ రావు పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు,ఉప ప్రధానిగా వ్యవహరించి నిర్వహించిన పదవులకు వన్నె తెచ్చిన మహనీయుడని కొనియాడారు సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశానికి అపారమైనవి. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. వారి ఆశయాలు మనందరికీ మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్

– హైదరాబాద్‌లో తాళ్లూరి శ్రీరామ్ ను కలిసిన అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్

– బాపట్ల నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధిపై ప్రత్యేక చర్చ



హైదరాబాద్, బాపట్ల, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పునరంకితం కావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై వారు సుదీర్ఘంగా చర్చించారు.జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ పట్ల ప్రజల్లో విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఈ తరుణంలో నియోజకవర్గాల వారీగా, జిల్లాల వారీగా కమిటీలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ముఖ్యంగా బాపట్ల జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. జనసేనాని ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేసేలా బాపట్ల నియోజకవర్గ నాయకత్వం చురుకైన పాత్ర పోషించాలి. ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కన పెట్టి పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించాలి" అని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా, జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం. తాళ్లూరి శ్రీరామ్ సూచనల మేరకు మండల గ్రామ స్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఏకోన్ముఖం చేస్తాం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, అఖండ ఫౌండేషన్ ద్వారా కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతాం. బాపట్లలో జనసేన జెండాను రెపరెపలాడించడమే మా తక్షణ కర్తవ్యం" అని ధీమా వ్యక్తం చేశారు.

## వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో పోటెత్తిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల ఆలయం ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం అనంతరం ఆర్జిత సేవల్లో భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. వివాహాల సీజన్, వేసవి రద్దీ వలన భక్తులందరికి శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభతరంగా పూర్తి అవ్వాలనే ధ్యేయంతో దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఉదయం 10 నుండి 500/- టికెట్ల అమ్మకాలు నిలుపుదల చేసి, అంతరాలయ దర్శనం నిలిపి వేశారు. చంటి బిడ్డల తల్లులు, వృద్దులు, వికలాంగులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈ.ఓ వి.కె.శీనానాయక్ ఆదివారం ఉదయం 9 గంటలనుండి అన్ని ప్రాంతాల్లో భక్తులతో మాట్లాడి, భక్తుల ఫీడ్ బాక్ తీసుకుని,నోట్ చేసుకున్నారు.శివాలయంకు వెళ్లే మార్గం లో కొబ్బరికాయలు కొట్టే చోట నీళ్లు నిలచి ఉండటం, గోడ అవతల కొండ ప్రదేశం లో చెత్త పోగయి ఉండటం పై ఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు.చెత్త తొలగించి, పచ్చదనం పెంపుదల చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రాజధానిలో గల పురాతన, ప్రాముఖ్య దేవాలయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అన్ని పరిశీలిస్తూ, వివరాలు నమోదు చేసుకుని సిబ్బంది కి ఆదేశాలు ఇస్తున్నానని, ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ దేవాలయం, భక్తుల రద్దీ, భక్తుల ఇబ్బందులు తెలుసుకుని, సమస్యల పరిష్కారంకి ప్రయత్నం చేయడానికే క్షేత్రస్థాయిలోపరిశీలన చేస్తున్నామని ఈ.ఓ తెలిపారు.భక్తుల సంతృప్తి స్థాయి పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని యాగశాల చుట్టు ప్రక్కలా ప్రదేశం పరిశీలించిన ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రజలకు అన్నింటా సర్వత్రా విజయాలు సంప్రాప్తించాలనే సంకల్పంతో శ్రీ కనక దుర్గమ్మ వారి ఆలయంలో హోమం



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- ఆంధ్రుల ప్రజా రాజధాని అమరావతికి భారత పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, అమరావతి మహోజ్వల అభివృద్ధి, రాష్ట్ర ప్రజలకు అన్నింటా సర్వత్రా విజయాలు సంప్రాప్తించాలనే సంకల్పంతో ఆదివారం దేవస్థానం పాత యాగ శాలలో ఉదయం 9 గంటల నుండి గణపతి హోమం, నవ చండీ హోమం జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), ఈ.ఓ వి.కె. శీనానాయక్, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కళావతి, శ్రీమతి సరోజినీ దేవి, ప్రత్యేక ఆహ్వానితులు వి. శంకర బాబు తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఉదయం 11గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆంధ్రుల రాజధాని విషయంలో ముఖ్య మంత్రి వారి సంకల్పం నెరవేరాలని, రాష్ట్ర ప్రజలందరూ అభివృద్ధి ఫలాలు పొందుకోవాలని సంకష్ట హర చతుర్థి సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారిని వేడుకున్నట్లు ఆలయ చైర్మన్, ఈవో తెలిపారు. రాజధాని అమరావతికి భారత పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా దుర్గా మల్లేశ్వరుల దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం గా అమ్మవారి లడ్డు ప్రసాదం పంపిణీను చైర్మన్, ఈవో, అర్చకులు ప్రారంభించారు.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం వీఎంసి అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమని విజయవాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఏ రవీంద్రరావు అన్నారు. ఆదివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వీఎంసి సిబ్బందితో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశసేవకుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆయన దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడి, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయం, సమాజంలో మార్పులు తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మేయర్ అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానంగా ఎదగాలన్నది ఆయన లక్ష్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# బాబూ జగజీవన్ రామ్ సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- సుదీర్ఘ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగానే కాకుండా ఉప ప్రధానిగా కూడా దేశానికి సేవలు అందించిన బాబూ జగజీవన్ రామ్ సేవలు మరువలేనివని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.పటమట అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై బాబూ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ బీహార్‌లోని బాగా వెనకబడిన వర్గాల్లో 1908, ఏప్రిల్ 5న జన్మించిన జగజీవన్ రామ్, బాగా చదువుకొని రాజకీయాల్లోకి వచ్చి, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, భారత పార్లమెంట్‌లో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా సేవలు అందించారని కొనియాడారు. జవహర్‌లాల్ నెహ్రూ తాత్కలిక ప్రభుత్వంలో అతి చిన్న వయస్కుడైన బాబు జగజీవన్ రామ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. దేశంలో మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రిగా ఆయన అనేక కార్మిక సంక్షేమ విధానాలకు పునాది వేశారని చెప్పారు. భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా వ్యవహరించారని, 1971వ సంవత్సరంలో ఇండోపాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ శాఖా మంత్రిగా కూడా జగజీవన్ రామ్ పనిచేశారని తెలిపారు. దేశంలో వ్యవసాయరంగాన్ని ఆధునీకరించడంలో ఆయన చేసిన మరువలేనివని పేర్కొన్నారు. బాబూ జగజీవన్ రామ్ జయంతి రోజును "సమానత్వ దినోత్సవం"గా ప్రభుత్వం పాటిస్తోందని గద్దె తెలిపారు. దేశంలో సుదీర్ఘ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ఉన్న రికార్డు బాబూ జగ్జీవన్ రామ్ సొంతమని, అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు అమోఘమని గద్దె తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామకృష్ణ, పొట్లూరి సాయిబాబు, చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, పేరేపి ఈశ్వర్, మాదాల రాజ్యలక్ష్మి, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కొత్తపల్లి రమేష్, చిలకలపూడి నరశింహరావు, పఠాన్ హయత్ ఖాన్, గల్లా రవి..పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాబూ జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి సేవలను గుర్తుతెచ్చుకొన్నారు.

# యాదవులను ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి

- నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని వక్తల డిమాండ్
- ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి
- ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన సభలో

**పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మల్లి బాబు యాదవ్**





ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులపై చిన్నచూపు చూస్తున్నాయని, యాదవుల జనాభా 18 శాతం ఉన్నప్పటికీ జనాభాకు తగ్గట్లుగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం లేదని, అందుకే రాజకీయాలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు సంఘటిత శక్తిగా ఉంటే రాబోయే రోజులలో యాదవులకే రాజ్యాధికారం సిద్ధిస్తుందని సన్మాన గ్రహీత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఉప సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు అఖిలభారత యాదవ మహాసభ, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తి, వ్యవసాయంతోపాటు విద్యకు ప్రాధాన్యత నివ్వాలని, చదువుకున్న వాళ్ళకే రాజకీయ పరిజ్ఞానం ఉంటుందని, విద్యాపరంగా ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, ఆర్థిక సహాయం చేస్తానని, అన్ని వర్గాల రాజకీయాలు అయిపోయాయని, రాబోయే తరం రాబోయే రాజకీయ భవిష్యత్తు యాదవులయిదేననిఏ అవకాశం వచ్చినా, ఏ సమస్య వచ్చినా ఐక్యంగా ఉండే సాదించాలని పిలుపునిచ్చారు. వక్తలు మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్ యువజనజిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం, గంగదేవుల లోకేష్ యాదవ్, వాగదాని పుల్లారావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలకు, కొట్లాటలకు ఉద్యమాలకు ప్రాణాలు పోగొట్టుకోవడానికి యాదవుల ను అగ్రకులాలు వాడుకుంటున్నాయని మనమందరం ఐక్యంగా ఉంటే రాజకీయ పదవులు మనకే వస్తాయని, పేర్కొన్నారు.మానిఫెస్టోలో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ఖమ్మం గొర్రెల మార్కెట్ యార్డు కొరకు నిధులు మంజూరు చేయాలని, కోకాపేట లోని యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించాలని,తదితర వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిలర్లు లోడిగ వెంకన్న, దుబాకుల వెంకటేశ్వర్లు, చంద్రకాని రమణ తెల్లబోయిన వెంకటరమణ, మేకల మల్లికార్జున రావు,దుబాకుల శ్రీనివాస్, చేతుల నాగేశ్వరావు, మొరిమేకల కోటయ్య, కంబాల ముసలయ్య, ఎడ్ల వేణు వేల్పుల కుమార్, అడ్డగోడా ఐలయ్య, మంద నాగేశ్వరావు,పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్,అల్లిక అంజయ్య,బుక్కా కృష్ణవేణి, ఎనిక రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, యరగొర్ల హనుమంతరావు, చంద్ర కాని గురుకృష్ణ, వెన్నపూసల సీతారాములు, మొగిలి అప్పారావు,బొళ్ల గంగారావు , కుటుంబరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు,వెన్నవెల్లి వీరయ్య దూళిపాల రాంబాబు, మారుతి ఎట్టయ్య, మల్లెబోయిన శ్రీనివాస్, బోయిన కుమారి,ఏనుగు మహేష్, మాలాది శిరీష, చంద్రకాని రాము,మరియు సర్పంచులు ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కృషి

**: కేశినేని చిన్ని**



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మాజీ దేశ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం విజయవాడ పార్లమెంటు కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని తొలుతగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.దేశ ఉప ప్రధానిగా, అత్యధిక కాలం క్యాబినెట్ మంత్రిగా ఉంటూ దేశంలో పేద, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రత్యేకించి దళితుల హక్కుల సాధనకు, హక్కులపై అవగాహన కల్పించడంలో ఆయన పాత్ర శ్లాఘనీయమన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు టిడిపి, చంద్రబాబు నేతృ త్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఏ విధంగా అయితే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్ రామ్ కృషి చేశారో అదే రీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పనిచేస్తున్నారన్నారు. దళితుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఎవరికీ ఇబ్బంది లేని విధంగా ప్రభుత్వం నడుచుకుంటుందన్నారు. పేదలు, దళితులు ఎక్కువగా నివసించే అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా చేసి దళితుల అభ్యున్నతికి పెద్దపీట వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం , దళితులపై ఉన్న ప్రేమను ప్రభుత్వం చాటినట్లయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, మాజీ కార్పొరేటర్‌లు చెన్నుపాటి గాంధీ, జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి ఉషారాణి, కాకు మల్లిఖార్జున యాదవ్, మైనార్టీ నాయకులు ఇర్ఫాన్, వాణిజ్య విభాగం నాయకులు సోలంకి రాజు, లీగల్ సెల్ నాయకులు ఎర్నేని వేదవ్యాస్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కృష్ణారావు, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి, గుర్రం కొండ, మాదిగాని గురునాథం , నాగోతి రామారావు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్ - 2026 నిర్వహణకు చకచకా జరుగుతున్న ఏర్పాట్లు




విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ మొదటి వారం నుంచి ప్రారంభం కానున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 5 నిర్వహణకు చక చకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏ పి ఎల్) నిర్వహణ కోసం ప్రతి సీజన్ తరహాలోని ఈ సీజన్ కి కూడా గవర్నింగ్ కౌన్సిల్ ను ఆదివారం విజయవాడలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన స్పెషల్ జనరల్ మీటింగ్ (ఎస్ జి ఎం) లో ఎన్నుకున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పరిధిలో ఉన్న ఓటింగ్ క్లబ్స్, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ల ప్రతినిధులు గవర్నింగ్ కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకుని ఇద్దరు సభ్యులను ఎన్నుకున్నారు. విజయనగరం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నుంచి రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, కర్నూలు బ్లూస్ క్రికెట్ క్లబ్ నుంచి ఎం సురేంద్ర వర్మ లు సభ్యులుగా 2026- 27 ఏపీఎల్ సీజన్ నిర్వహణ నిమిత్తం ఎన్నికయ్యారు. అనంతరం ఏ సి ఏ ప్రతినిధుల సమావేశం జరగగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా ఎం సురేంద్ర వర్మ, సానా సతీష్ బాబు, డి శ్రీనివాస్, ఆర్ శ్యామ్, వైయస్ రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఎన్నికల అధికారిగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహరించగా, ఎన్నికల నిర్వహణ, అనంతరం జరిగిన సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు , విజయవాడ ఎంపి కేశినేని శివనాద్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు , ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, ఏసీఏ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

# విజయవాడ పశ్చిమలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం

**ఘన నివాలులర్పించిన మాజీ మంత్రి వెలంపల్లి, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి**



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గొప్ప దార్శనికుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఆదివారం విజయవాడ పశ్చిమలో ఘనంగా జరిగాయి. స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పొలిమెట్ల శరత్, పశ్చిమ వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గంపల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, దేశ రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



విజయవాడ, ఏప్రిల్ 5 (నేటి శుభోదయ):- ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవ నిర్మాత, రాజనీతిజ్ఞుడు భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీసీసీ ఉపాధ్యక్షులు వి.గురునాథం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్కె అన్సారి, ఎన్.ఎస్.యు.ఐ. స్టేట్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బేగ్, అల్లం రాజేష్, బూదాల జోసెఫ్, సత్యవతి, నేలపాటి సుభాష్, మీరావలి తదితరులు పాల్గొన్నారు.

# శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం

**గంటా శ్రీనివాసరావు**

**అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా**




భీమునిపట్నం, నేటి శుభోదయ ::: శబల భోజనాలకు పూర్తి సహకారం అందిస్తాం అని భీమునిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఉదయం సింహాచలం దేవస్థానానికి చెందిన గోశాల వద్ద సేవ్ సంస్థ విజయరామ్, సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ ల నేతృత్వంలో అయిదవ రోజు శబల భోజనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం శబల భోజనాల నిర్వహణ కోసం విజయరామ్ అడిగిన అయిదు ఎకరాల భూమికి సహకారం అందిస్తా అని హామీ ఇచ్చారు. ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతోనె భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుంది అన్నారు. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా పండించి పండించిన పంటలే తాను ఆహారం గా భుజించడం జరుగుతుంది అన్నారు. తాను పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమం ప్రారంభం చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్, ఫ్లెక్సీలు లేకుండా నిర్వహించిన ఈ శబల భోజనాల పండుగ కన్నుల పండువగా ఉంది అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారంగా జీవించే మనమంతా ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం కృషి అన్నారు. శబల భోజనాలకు జాతీయ స్థాయిలో ప్రచారం, కృషి అవసరం అని, తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. సిపిఐ జాతీయ నాయకులు జెవి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. మన తినే ఆహారం ఆరోగ్యకరమైనది కావాలని కోరారు. ఇందుకు కృషి చేస్తున్న వారందరికీ ఆయన అభినందించారు. విజయరాం మాట్లాడుతూ ప్రతి నెలా 25 మంది గర్భవతులకు కులాకార్ బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆ బియ్యం సంకల్ప కళా గ్రామం ద్వారా అందజేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మల్లిఖార్జునరావు, విశాఖపట్నం జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర ధామా, కాకినాడ జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్ర రావు, జి విఎంసి అడిషనల్ కమిషనర్ నల్లనయ్య, వృక్ష మిత్ర అవార్డు గ్రహీత మందపాటి రామరాజు, దేవస్థానం ఇఓ జె. వెంకటరావు, తిరుపతి నుంచి వచ్చిన వంశీప్రియ, డాక్టర్ సుశీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు ఎం ఆర్ ఎన్ వర్మ, మేంగోమేన్ అప్పాజీ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కోకో అండ్ కేన్ రాజశేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# 'డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ దళిత, బహుజనుల హక్కుల కోసం, సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన సమతామూర్తి..'

**జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం దీవాన్ చెరువు గ్రామంలో డాక్టర్. బాబు జగజ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసారు.ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. జీవితాంతం దళిత, బహుజనుల హక్కుల కోసం సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన సమతామూర్తని కొనియాడారు. దేశం గర్వించదగిన గొప్ప పాలనాదక్షులు, భారత తొలి ఉప ప్రధాని డా.బాబూ జగ్జీవన్ రామ్ అని తెలిపారు. అటువంటి మహనీయుడి జయంతి వేడుకలు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాలి కాలుష్యంతో బ్రెయిన్ స్ట్రోక్



బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని గాలి కాలుష్యం పెంచుతున్నది. ఏటా లక్షల మంది ప్రాణాలను తీస్తున్నదని 2024 బయోమెడ్ సెంట్రల్ (బీఎంసీ) పబ్లిక్ హెల్త్ అధ్యయనం వెల్లడించింది. వాయు కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఇరవై లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతున్నట్లు ఈ సర్వే తేల్చింది. భారతదేశంతో సహా తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో సంభవించే నాలుగు బ్రెయిన్ స్ట్రోక్ మరణాలలో.. ఒకటి గాలి కాలుష్యం వల్లేనని కనుగొన్నది. ముఖ్యంగా.. నగరాలు, పట్టణ ప్రాంత యువకులు ఎక్కువగా దీని బారిన పడుతున్నట్లు వెల్లడైంది. పీఎం 2.5 వంటి సూక్ష్మ కణాలు.. ఊపిరితిత్తుల రక్షణ వ్యవస్థను దాటుకొని రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయట. రక్త నాళాల్లో అడ్డంకులు సృష్టించి.. బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయని అధ్యయనకారులు చెబుతున్నారు. మన దేశంలో మూడు దశాబ్దాలుగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గాలి కాలుష్యం వల్ల స్ట్రోక్ బారిన పడుతున్నవారిలో యువతే ఎక్కువగా ఉంటున్నదట. దాదాపు 20–30 శాతం స్ట్రోక్‌లు 50 ఏళ్లలోపు వారిలోనే సంభవిస్తున్నాయట. వీరిలో ప్రాణాలతో బయటపడిన వారిలో 50 శాతం మంది శాశ్వత వైకల్యాలతో మిగిలిపోతున్నారట. ఈ పరిస్థితిని తప్పించుకోవాలంటే.. ఆకస్మికంగా బలహీనమవ్వడం, మాటలు తడబడటం, ముఖం వాలిపోవడం, శరీరం సమతుల్యత కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ధూమపానం మానేయడం, చురుకైన జీవనశైలి, గాలి కాలుష్యానికి దూరంగా ఉండటం, ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు.

## 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు కచ్చితంగా రోజూ వీటిని తినాలి.. వృద్ధాప్యంలో ఎంతో మేలు జరుగుతుంది..!



సాధారణంగా యుక్త వయస్సులో ఉన్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకున్నా సరే వయస్సు మీద పడుతున్న కొద్దీ కచ్చితంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే శరీరంపై తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయి. అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. చిన్నతనంలో సహజంగానే చాలా మంది చిరుతిళ్లను ఎక్కువగా తింటారు. కాస్త వయస్సు పెరిగిన తరువాత ఆ తిండి తగ్గుతుంది. కానీ వయస్సు మీద పడుతున్న తరువాత కూడి చిరు తిండిని తినడం శ్రేయస్కరం కాదు. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన వారు తమ ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. ప్రధానంగా తినే ఆహారం విషయంలో అసలు నిర్లక్ష్యం చేయకూడదు. ఆహారం పట్ల అశ్రద్ధ చేస్తే డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, కీళ్ల నొప్పులు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక 40 ఏళ్లకు పైబడిన తరువాత జంక్ ఫుడ్‌కు పూర్తిగా స్వస్తి చెప్పి ఆరోగ్యకరమైన ఆహారాలను తినాల్సి ఉంటుంది.

### టమాటాలు, చిలగడదుంపలు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ తినాల్సిన ఆహారాల్లో టమాటాలు కూడా ఒకటి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది కెరోటినాయిడ్స్ జాబితాకు చెందుతుంది. దీని వల్లే టమాటాలు ఎరుపు రంగులో ఉంటాయి. టమాటాలను తినడం వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు గణనీయంగా తగ్గుతుంది. టమాటాలను రోజూ సూప్ లేదా జ్యూస్ రూపంలో తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. వయస్సు మీద పడుతున్న వారికి సహజంగానే కంటి చూపు మందగిస్తుంది. అలాగే బీపీ పెరుగుతుంది. ఈ సమస్యలు రాకుండా అడ్డుకోవాలంటే చిలగడదుంపలను తరచూ తినాలి. వీటిల్లో పొటాషియం, బీటా కెరోటిన్, ఫైటో కెమికల్స్ అధికంగా ఉంటాయి. ఇవి బీపీ పెరగకుండా చూస్తాయి. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తాయి. కళ్లను రక్షిస్తాయి.

### కోడిగుడ్లు, పుట్ట గొడుగులు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ ఒక కోడిగుడ్డును ఉడకబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది. గుడ్డులోని పసుపు సొన తీసేసి కేవలం తెల్ల సొనను మాత్రమే తింటుండాలి. దీని వల్ల ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. వీటి వల్ల ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీర నిర్మాణానికి ప్రోటీన్లు దోహదం చేస్తాయి. ఎముకలకు బలాన్ని అందిస్తాయి. వీటి వల్ల కండరాల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. 40 ఏళ్లకు పైబడిన వారు వారంలో రెండు సార్లు పుట్ట గొడుగులను తింటుంటే మేలు జరుగుతుంది. వీటి వల్ల క్యాల్షియం, విటమిన్ డి సమృద్ధిగా లభిస్తాయి. అలాగే మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది.

### యాపిల్ పండ్లు, బాదంపప్పు..

40 ఏళ్లకు పైబడిన వారు రోజూ ఒక యాపిల్‌ను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అలాగే జీర్ణ సంబంధిత సమస్యలు ఉండవు. అజీర్తి, గ్యాస్, మలబద్దకం వంటివి తగ్గుతాయి. యాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. 40 ఏళ్లకు పైబడిన వారు నిత్యం గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టి తింటుండాలి. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు రాకుండా చూసుకోవచ్చు. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా 40 ఏళ్లకు పైబడిన స్త్రీలు, పురుషులు ఆయా ఆహారాలను రోజూ తింటుంటే వృద్ధాప్యంలో ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## కాలి మడమల నొప్పులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..!



శారీరక శ్రమ లేదా వ్యాయామం ఎక్కువ సమయం పాటు చేస్తే ఎవరికైనా సరే సహజంగానే ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే కొందరికి వీటితోపాటు కాలి మడమలు కూడా నొప్పిగా ఉంటాయి. కాలి మడమల నొప్పి వచ్చేందుకు ఇంకా అనేక కారణాలు ఉంటాయి. ఎక్కువ సేపు నిలబడి ఉన్నా, హై హీల్స్ ధరించే మహిళల్లో, శరీరంలో క్యాల్షియం లోపించడం, వ్యాయామం అసలు చేయకపోవడం, పోషకాల లోపం వంటి కారణాల వల్ల కూడా కాలి మడమల నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి సాధారణంగా వాటంతట అవే తగ్గిపోతాయి. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మరీ ఇబ్బందులకు గురి చేస్తుంది. ఒక పట్టాన తగ్గదు. అలాంటప్పుడు చాలా మంది పెయిన్ కిల్లర్స్ ఉపయోగిస్తారు. ఇవి ఆరోగ్యానికి ఏమాత్రం మంచివి కావు. కిడ్నీలపై భారం పడేలా చేస్తాయి. కనుక సహజసిద్ధమైన చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. వీటి వల్ల కాలి మడమల నొప్పులతోపాటు ఒళ్లు నొప్పులను సైతం సులభంగా తగ్గించుకోవచ్చు.

### అల్లం నీళ్లు..

ఒక పాత్రలో తగినంత నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని వడకట్టి తాగాలి. దీని వల్ల మడమల నొప్పులు వెంటనే తగ్గుతాయి. ఆ నొప్పుల నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు అన్ని రకాల నొప్పులను తగ్గేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకుని బాగా నీటిని తాగాలి. తరువాత కాళ్లను 5 నిమిషాల పాటు వేడి నీటిలో ఉంచాలి. అనంతరం మరో 3 నిమిషాల పాటు చల్లని నీటిలో ఉంచాలి. ఇలా 3 సార్లు చేయాలి. దీంతో మడమల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ చిట్కా నొప్పులకు అద్భుతంగా పనిచేస్తుంది.

### లవంగం నూనె..

ఇక నొప్పులను తగ్గించడంలో లవంగ నూనె అద్భుతంగా పనిచేస్తుంది. మడమలపై లవంగనూనె బాగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల నొప్పుల నుంచి వెంటనే ఉపశమనం లభిస్తుంది. మనకు లవంగం నూనె మార్కెట్‌లో లభిస్తుంది. లేదా ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్‌లపై కూడా దీన్ని కొనుగోలు చేయవచ్చు. అలాగే కాలి మడమలు, ఒళ్లు నొప్పులు ఉన్నవారు పలు ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కూడా ఈ నొప్పులను తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆలుగడ్డలు,కీరదోస, ఉసిరికాయలు, టమాటా, పచ్చి బొప్పాయి, క్యాబేజీ, కాలిఫ్లవర్ వంటి ఆహారాలు మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఈ ఆహారాల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి.

### ఆవ గింజల పొడి..

కాలి మడమల నొప్పులు తగ్గాలంటే ఆవ గింజలు కూడా బాగానే పనిచేస్తాయి. కొన్ని ఆవ గింజలను తీసుకుని మెత్తని పొడిలా మార్చాలి. అనంతరం ఒక బకెట్‌లో వేడి నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసిన ఆవ గింజల పొడి వేసి బాగా కలపాలి. అనంతరం ఆ బకెట్‌లో కాళ్లను ఉంచాలి. కాళ్ల మడమలు బాగా మునిగేలా కాళ్లను బకెట్ లో పెట్టాలి. ఇలా 15 నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేస్తున్నా కూడా కాలి మడమల నొప్పులను తగ్గించుకోవచ్చు. అలాగే ఆవ గింజల పొడికి బదులుగా రాక్ సాల్ట్ ను కూడా ఉపయోగించవచ్చు. అర బకెట్ వేడి నీటిలో రాక్ సాల్ట్ వేసి కలిపి అనంతరం ఆ నీటిలో కాళ్లను ఉంచాలి. 15 నిమిషాల పాటు కాళ్లను ఉంచి తీసేయాలి. దీని వల్ల కూడా నొప్పులు తగ్గిపోతాయి. అలాగే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు, తేనె కలిపి తాగుతున్నా కూడా ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అన్ని రకాల నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇలా ఈ చిట్కాలను పాటిస్తుంటే కాలి మడమల నొప్పులను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు.

## చర్మ సమస్యలు పోవాలంటే...




వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చంటున్నారు చర్మ వైద్య నిపుణులు. స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15–20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఒక గిన్నెలో వేడి నీళ్లు తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు. చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసేందుకు కొబ్బరి నూనె అద్భుతమైన ఔషధంగా చెప్పవచ్చు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎప్పుడైనా స్నానానికి ముందు కొబ్బరినూనెను శరీరానికి మర్దన చేసుకుంటే చర్మానికి పోషక గుణాలు అందించడమే కాకుండా ఇన్‌ఫెక్షన్ నుంచి దూరం చేస్తుంది.

## రాత్రి పూట నిద్రించడానికి ముందు బాదంపప్పును తిని పాలను తాగండి.. ఎన్నో లాభాలు ఉంటాయి..!



ఆరోగ్యకరమైన పోషకాహారాల్లో బాదంపప్పులు ఎల్లప్పుడూ ముందుంటాయి. ఆరోగ్యకరమైన ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చే పేర్లలో బాదంపప్పు కూడా ఒకటి. బాదంపప్పు అనేక పోషకాలను కలిగి ఉంటుంది. ఈ పప్పును రోజూ తింటుంటే అనేక లాభాలను అందిస్తుంది. ఈ క్రమంలోనే బాదంపప్పును రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే బాదంపప్పును రాత్రి పూట నిద్రకు ముందు తింటే ఎంతగానో మేలు జరుగుతుంది. ముఖ్యంగా 7 లేదా 8 బాదంపప్పులు రాత్రి పూట నిద్రకు ముందు తినాలి. అనంతరం ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలను తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### మానసిక ఆరోగ్యానికి..

రోజూ రాత్రి పూట బాదంపప్పును తిని పాలను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్ర లేమి తగ్గుతుంది. మానసిక ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బాదంపప్పు తిని పాలను తాగడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఆ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీని వల్ల నిద్రకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఉంటుంది.

### ఎముకల దృఢత్వానికి..

బాదంపప్పులను తిని పాలను తాగితే శరీరంలో మెలటోనిన్ శాతం పెరుగుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే మరుసటి రోజు ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ఈ రెండింటిలోనూ క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. కనుక ఈ రెండింటినీ రోజూ తీసుకుంటే ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు నిర్మాణమవుతాయి. దంతాల నొప్పి తగ్గిపోతుంది. ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఈ రెండింటి మిశ్రమాన్ని తీసుకుంటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. వీటి వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట నిద్రించడానికి కనీసం 30 నిమిషాల ముందు బాదంపప్పును తిని అనంతరం పాలను తాగాల్సి ఉంటుంది. పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలను తాగవచ్చు. గేద పాల కన్నా ఆవు పాలను ఇలా తాగుతుంటే ఇంకా ఎంతగానో మేలు జరుగుతుంది. ఇలా బాదంపప్పు, పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఈ మసాలా దినుసులను తరచూ తీసుకోండి.. మీ శరీర రోగ నిరోధక శక్తి ఎప్పటికీ తగ్గదు..!

సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణం చల్లగా ఉన్నప్పుడు చాలా మందికి దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యలు వస్తుంటాయి. గొంతు, ఊపిరితిత్తులు, శ్వాస నాళాల్లో కఫం చేరుతుంది. శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుంది. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉన్నవారికి ఈ సమస్యల తీవ్రత తక్కువగానే ఉంటుంది కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే మాత్రం ఈ సమస్యలు మరింత ఇబ్బందులకు గురి చేస్తాయి. అలాగే ఫ్లూ, ఆస్తమా, బ్రాంకైటిస్, జ్వరం వంటి సమస్యలు కూడా వస్తాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు తరచూ అనారోగ్యాల బారిన పడుతుంటారు. ఒక పట్టాన తగ్గవు. కానీ మన ఇంట్లో ఉండే పలు మసాలా దినుసులను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే రోగ నిరోధక శక్తిని ఎల్లప్పుడూ ఎక్కువగా ఉండేలా చేసుకోవచ్చు. దీంతో అనేక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### ఇంగువ, పసుపు..

మన వంట ఇంటి పదార్థాల్లో ఇంగువ కూడా ఒకటి. దీన్ని కొందరు తరచూ వంటల్లో వేస్తుంటారు. ఇది అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇంగువలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ బయోటిక్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. రోజూ వంటల్లో ఇంగువను వేసి వాడితే ఎంతో ఉపయోగం ఉంటుంది. ఇమ్యూనిటీ పవర్ ఎల్లవేళలా ఎక్కువగా ఉంటుంది. రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోజూ రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగాలి. లేదా పసుపును గోరు వెచ్చని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. పసుపు వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు.

### మిరియాలు, లవంగాలు..


మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచడంలో మిరియాలు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. వీటిల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను నయం చేస్తాయి. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. రోజూ రాత్రి గోరు వెచ్చని పాలలో మిరియాల పొడి కలిపి తాగుతుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటైన లవంగాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. వ్యాధుల నుంచి రక్షిస్తాయి. రోజూ రాత్రి పూట ఒకటి లేదా రెండు లవంగాలను తిని గోరు వెచ్చని పాలు లేదా నీళ్లను తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

### మెంతులు..

మెంతులను కూడా మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తాం. ఇవి కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే వీటిని తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ రాత్రి పూట మెంతులను నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే పరగడుపునే వాటిని తినాలి. ఇలా చేస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మెంతులను నేరుగా తినలేకపోతే మెంతుల పొడిని మజ్జిగలో లేదా గోరు వెచ్చని నీటిలో కలిపి తాగవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### దాల్చిన చెక్క..

ఇక వంట ఇంటి మసాలా దినుసుల్లో ఒకటైన దాల్చిన చెక్క కూడా మనకు మేలు చేస్తుంది. ఇందులో మాంగనీస్, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక దీన్ని రోజూ తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. లేదా గోరు వెచ్చని పాలు, నీటిలో కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా మసాలా దినుసులు, వంట ఇంటి పదార్థాలు మన రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. కనుక వీటిని తరచూ తీసుకోవాలి.



## గల్లంతైన అమెరికన్ పైలట్ ను కాపాడిన భద్రతా దళాలు




వాషింగ్టన్/టెహ్రాన్: ఇరాన్ గగనతలంలో కూలిపోయిన ఎఫ్-15ఈ (ఖీ-15జు) యుద్ధ విమానానికి సంబంధించి గత 36 గంటలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. గల్లంతైన అమెరికన్ పైలట్ ఆచూకీ లభించడమే కాకుండా, అమెరికా భద్రతా దళాలు అతడిని రక్షించాయి. శుక్రవారం ఇరాన్ దళాలు జరిపిన దాడిలో అమెరికాకు చెందిన ఫైటర్ జెట్ కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో విమానంలోని ఇద్దరు సిబ్బంది ఎజెక్ట్ అయ్యారు. ఒకరిని వెంటనే రక్షించినప్పటికీ, రెండో పైలట్ ఆచూకీ లభించలేదు. శత్రువుల కళ్లు గప్పి ఇరాన్ పర్వత ప్రాంతాల్లో దాక్కున్న ఆ పైలట్ కోసం అమెరికా సైన్యం డ్రోన్లు, హెలికాప్టర్లతో భారీ గాలింపు చేపట్టింది. మరోవైపు ఇరాన్ కూడా సదరు పైలట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించింది. అయితే, ఇరాన్ సేనల కంటే ముందే అమెరికా స్పెషల్ ఫోర్స్ కమెండోలు పైలట్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి అతడిని రక్షించాయి. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది అమెరికా సైనిక చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్ అని కొనియాడారు. ప్రస్తుతం ఆ పైలట్ సురక్షితంగా ఉన్నారని, స్వల్ప గాయాల నుంచి కోలుకుంటున్నారని అధికారులు వెల్లడించారు.

## భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు ఆరు శాతానికి తగ్గింపు





న్యూఢిల్లీ : మూడీస్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను 6శాతానికి తగ్గించింది. గతేడాది ఆర్థిక వృద్ధి 6.8శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో వృద్ధి వేగం మందగిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉందని మూడీస్ పేర్కొంది. భారతదేశ క్రెడిట్ రేటింగ్స్‌పై నివేదికను మూడీస్ ఆదివారం విడుదల చేసింది. యుద్ధం కారణంగా దీర్ఘకాలిక అంతరాయాలు ముఖ్యంగా ఎల్‌పిజి రవాణా కారణంగా భవిష్యత్తులో గృహాలకు ఎల్‌పిజి కొరత, అధిక ఇంధన, రవాణా ఖర్చులకు అలాగే దిగుమతి చేసుకున్న ఎరువులపై భారత్ ఆధారపడటంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని పేర్కొంది. "పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అధిక ధరలు, పెరిగిన ముడి సరుకుల వ్యయాల మధ్య ప్రైవేట్ వినియోగం క్షీణించడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం బలహీనం కావడం భారతదేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం దృష్ట్యా 2026-27లో వాస్తవ జిడిపి వృద్ధి రేటు గతంలో 6.8 స్థాయి నుండి తగ్గి 6శాతానికి పరిమితమవుతుందని అంచనావేస్తున్నాం" అని మూడీస్ నేవిక తెలిపింది. "ప్రస్తుతం ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నప్పటికీ.. భౌగోళిక, రాజకీయ ఇబ్బందులు ద్రవ్యోల్బణ అంచనాలను పెరుగుదల దిశగా మళ్లించాయి" అని మూడీస్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 2.4శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2027లో సగటున 4.8శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ద్రవ్యోల్బణ ముప్పు తలెత్తడం, వృద్ధి బలంగా కొనసాగడంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో పాలసీ రేట్లు స్థిరంగా కొసాగవచ్చు లేదా క్రమంగా పెరగవచ్చు అని పేర్కొంది. పెరిగిన చమురు, గ్యాస్, ఎరువల ధరలు నిర్దేశిత సబ్సిడీపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయని, ఫలితంగా బడ్జెట్‌తో పోలిస్తే రాబడి క్షీణతతో పాటు అధిక వ్యయాలకు దారితీయవచ్చని పేర్కొంది.

## హోర్ముజ్ జలసంధిని దాటిన మరో భారత నౌక 'గ్రీన్ ఆశా'




టెహ్రాన్: పశ్చిమాసియాలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తల నడుమ మరో భారత జెండాతో ఉన్న ఎల్‌పిజి నౌక 'గ్రీన్ ఆశా' హోర్ముజ్ జలసంధిని దాటింది. ఈ ప్రాంతంలో సంక్షోభం మొదలైనప్పటి నుంచి ఈ కీలక సముద్ర మార్గాన్ని దాటిన తొమ్మిదో భారత ట్యాంకర్ ఇదే కావడం గమనార్హం. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల అనంతరం హోర్ముజ్ జలసంధిని మూసివేసిన సంగతి తెలిసిందే. ప్రపంచ ఇంధన సరఫరాలో అత్యంత కీలకమైన ఈ మార్గంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. గ్రీన్ ఆశా కంటే ముందు బిడబ్ల్యూ టైర్, బిడబ్ల్యూ ఎల్మ్ అనే రెండు ఎల్‌పిజి నౌకలు సుమారు 94,000 టన్నుల కార్గోను రవాణా చేశాయి. మార్చి నెలలో ఎంటి శివాలిక్, ఎంటి నందా దేవి అనే ట్యాంకర్లు 92,700 టన్నుల ఎల్‌పిజిని గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టులకు చేర్చాయి. ముడి చమురు, ఇతర ఇంధన నౌకలు కూడా ఈ మార్గంలో ప్రయాణించాయి. 'జగ్ లాడ్కి' అనే ఆయిల్ ట్యాంకర్ యుఎఇ నుండి 80,000 టన్నుల ముడి చమురును ముంద్రా పోర్టుకు తీసుకురాగా, 'జగ్ ప్రకాశ్' నౌక ఒమన్ నుంచి ఆఫ్రికా మార్కెట్లకు గ్యాసోలిన్‌ను చేరవేసింది.

## నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ శాంపిల్ కోచ్ అదరహో



న్యూఢిల్లీ: నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ కోచ్‌ల అంతర్గత భాగాల అప్‌గ్రేడేషన్ జరుగుతోంది. శాంపిల్ కోచ్ సిద్ధమైంది. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా న్యూఢిల్లీ స్టేషన్‌లో ప్రతిపాదిత అంతర్గత డిజైన్, రంగులతో అభివృద్ధి చేసిన నెక్స్ట్-జనరేషన్ అమృత్ భారత్ కోచ్‌ల శాంపిల్ కోచ్‌ను పరిశీలించారు. ప్రయాణికులకు మంచి సౌకర్యం, ఆకట్టుకునే రూపం, మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా ఈ మోడల్ కోచ్‌ను రూపకల్పన చేశారు. పీవీసీ ఫ్లోరింగ్, సీటు, బెర్త్ రెక్సిన్, స్నాక్ టేబుళ్లు, కర్టెన్లు, లావేటరీ ప్రాంతాలు వంటి ముఖ్య భాగాల్లో వాటికి తగ్గ రంగులతో ప్రత్యేక అంతర్గత రంగుల థీమ్‌లు ఏర్పాటు చేశారు. ఈ కోచ్‌లలో వాడిన అన్ని పదార్థాలు హెచ్‌ఎల్ 3 అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయి. హెచ్‌ఎల్3 (హజార్డ్ లెవల్ 3) యూరోపియన్ రైల్వే స్టాండర్డ్ ఈఎన్ 45545-2కి అనుగుణంగా వీటి రూపకల్పన చేస్తున్నారు. హజార్డ్ లెవల్ 3 అంటే అగ్ని ప్రమాదంలో పదార్థాల భద్రత స్థాయి కొలిచే అత్యున్నత ప్రమాణం. ఈఎన్ 45545-2 అంటే యూరోపియన్ రైల్వే అగ్ని భద్రత ప్రమాణాల నియమావళి. ఈ రైళ్లకు వాడుతున్న ఈ కలర్ స్కీమ్ ఆధునిక రూపాన్ని ఇస్తూ దీర్ఘకాలికంగా మన్నికగా ఉండేలా చేస్తుంది. నిర్వహణ కూడా సులభతరంగా ఉంటుంది. రైల్వేలో ఉపయోగించే అన్ని రకాల బోగీలు, లోకోమోటివ్‌లను ఆధునికీకరించారు. ఈ సూపర్‌ఫాస్ట్ ప్రయాణికుల రైలులో పీవీసీ ఫ్లోరింగ్ నుంచి రెక్సిన్ సీటు బెర్త్‌లు, స్నాక్ టేబుళ్లు, కర్టెన్లు, మరుగుదొడ్డి వరకు వాటికి తగ్గ రంగుల ప్యాలెట్‌లు వేయడంతో ఈ రైలు చూడగానే ఆకట్టుకుంటోందది. ప్రయాణికుల భద్రత, మెరుగైన సౌకర్యాల కోసం కొత్త డిజైన్‌లు, మెరుగైన మరుగుదొడ్డి సౌకర్యాలతో కోచ్‌ల శాంపిల్స్ సిద్ధం చేశామని, ఉన్న కోచ్‌ను మెరుగుపరచి నమూనా కోచ్‌గా తయారు చేశామని అశ్విని వైష్ణవ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# మరణములో నుండి జీవములోనికి



## ఈస్టర్ స్పెషల్

దేవుడు తన బలాతిశయము చేత క్రీస్తును మృతులలో నుండి లేపాడు (ఎఫెసీ 1:20,21). అన్నదే విశ్వసించదగ్గ అపొస్తలుల సువార్త సంబంధిత బోధయై ఉంది. సత్యవాక్యమను రక్షణ సువార్తగా కూడా ఇది ఉంది. లేచాడు అన్నది సువార్త కాదు. సర్వశక్తి సంపన్నుడైన అద్వితీయ సత్య దేవుని చేత యేసు మృతులలో నుండి సజీవంగా లేపబడ్డాడు అనునదే లేఖనానుసార సత్య సువార్త. తండ్రికి విలువిచ్చే క్రీస్తు అపార విధేయతను ఇదే ఘనంగా చాటుతుందనుటలో ఎలాంటి సందేహం అవసరం లేదు. 'వాక్యము నీ వద్దను, నీ నోటను, నీ హృదయములోను ఉన్నది. అది మేము ప్రకటించు విశ్వాస వాక్యమే. అదేమనగా -- యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు' (రోమా 10: 8--10). యేసు సజీవుడుగు దేవుని కుమారుడైన క్రీస్తు అనేది అపొస్తలుల అమూల్య విశ్వాసం. దేవుని కుమారుడు అంటే ఆయన ఆత్మ సంబంధ ఇశ్రాయేలీయుల రాజు అని అర్థం. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని నమ్ముతూ ఆయన నామమందు జీవము పొందాలి అన్నదే ప్రతి ఒక్కరి ఆత్మ సంబంధ విజయానికి మూలం. ఈ లోకం మీద విజయం యేసు దేవుని కుమారుడు అనుటలోను , ఆయన్ను దేవ దేవుడు ఈ లోకానికి శరీరధారిగా పంపాడని విశ్వసించుటలోనే విజయం దాగి ఉంది (1యోహాను 5:5 ). మరి క్రీస్తు విజయానికి మూలం ఎక్కడ అన్నది లోతుగా పరిశీలన చేస్తే అది ఒక్క ఆయన విధేయతే అనేది బహు తేటగా వెల్లడవుతూ ఉందన్నది ఆశ్చర్యకర విశేషం. ఆజ్ఞలకు లోబడి పాపం చేయకపోవడం ద్వారా పరిశుద్ధత, దాని విధేయత ఈ రెండూ ఎప్పుడు నిలుపుకొనే వేకువ ప్రార్థనలతో అవిశ్రాంత విన్నపాలతో క్రీస్తు అసాధారణ విజయుడిగా, జగజ్జేతగా చరిత్రకెక్కాడు. దేవుడు తనకు అత్యంత విధేయుడైన తన కుమారుడను మరణంలో నుండి జీవములోనికి దాటించాడు. మరణంలోనుండి జీవములోనికి రావడం, పునరుత్థానం చెందడం ఇలా యేసు మరణాన్ని జయించడం దేవుని గొప్ప సంకల్పం. అయితే తనను మరణం నుండి రక్షింపగల తండ్రియైన దేవునికి ప్రార్థనలు, యాచనలు సమర్పించినందున యేసు అంగీకరించబడ్డాడనేది ఇదే ఆయన సాహసోపేత విజయానికి మూలం అయ్యింది. ఇక్కడ మరణం అంటే సిలువ మరణం కాదు, ఆత్మ సంబంధ మరణం. యేసుకు సిలువ మరణం తప్పదు. ఎందుకంటే ఇది దేవుని సంకల్పం. ఆయన మరి ఎలాంటి మరణం మీద గురిపెట్టి విజయం సాధించాలనుకున్నాడు అన్నది చూస్తే అదే ఆత్మ సంబంధ మరణం. ఆయన పరిశుద్ధుడు గనుక మరణం ఆయన మీద ఏలుబడి చేయుటకు అన్ని కోణాల్లో అన్ని దారులు వెదకి అది బాగా అలసిపోయింది. పారదర్శకంగా పరిశుద్ధ జీవితం ఆచరించి చూపుతూ యేసు మరణానికి సంపూర్తిగా తలవంచాడు. అంతే, మరణం ఆయన ముందు తలవంచి మోకరిల్లి సాగిలపడింది.

### మతంతో సంబంధం లేని మార్గం

మన తోటి ఇరుగు పొరుగు వాని చుట్టురా ఉన్న సమాజం మేలుకై ప్రతి పని, పరిచర్య, సేవా విధానం శుద్ధ హృదయంతో ఆచరించుట ద్వారానే దేవుని మెప్పు పొందగలం. నిత్య సత్య జీవమనే క్రీస్తు మార్గం మతంతో ఎలాంటి సంబంధం లేనిది. ఇదొక ఆత్మ సంబంధ అసాధారణ ఆధ్యాత్మిక జీవన విధానం. ఇందులో వ్యక్తిగతమైన స్వయం స్వశక్తితో కూడిన పాప నివారణ సంబంధిత పరిశుద్ధ అభ్యాస ప్రయత్నాలు మచ్చుకైన కనపడవు. క్రీస్తును బట్టి దేవుని మీద ఆధారపడిన జీవితాలు ఏంతో పురోగమనం సాధించే స్థితిలో ఉంటుంటాయి. తమ మానవ జ్ఞానంతో ముడిపెట్టక తమ మంచి చెడ్డల విచక్షణ విషయమైన జ్ఞానం దేవునికే అప్పగించి అన్నింటా దేవునికే మహిమ చెందేలా ఆయన్ను ఘన పరచుటే అతి శ్రేష్టమైన సద్భక్తి జీవిత విధానం. నిత్యజీవము పొందుటకు నేనేం చేయాలి? అన్నదానికి సమాంతర ప్రశ్నయే 'మరణంలో నుండి జీవంలోనికి దాటుట ఎట్లు?' అనేది. మరణంలో నుండి జీవములోనికి దాటుటలో గొప్ప అనుభవం సంపాదించినవాడు, అత్యంత ప్రతిభ, ప్రభావ సంపన్నుడు యేసు మాత్రమే అన్న సర్వసత్యాన్ని బహు తేటగా గ్రహించినవారై మొదటగా ఆయన శిష్యులైన అపొస్తలులు ఆ తదుపరి ఆదిమ సంఘము ఆయన అడుగుజాడలలోనే నడిచి అన్నింటా గెలిచింది. ఆ ఆదిమ సంఘాన్ని అనుసరించి ఒక్కటే క్రీస్తు శరీరమను సంఘాలు నేడునూ పాపం నుండి పరిశుద్ధతలోనికి అనగా మరణంలో నుండి జీవములోనికి విజయవంతంగా దాటుతున్నాయి. అనేకులను దాటించుటలో పేరొందిన గొప్ప సువార్త పరిచర్యను అవి నిరంతరాయంగా చేస్తూ వారివలె ముందుకు కొనసాగిస్తూ విధేయంగా ఎంతో శ్రమిస్తున్నాయి. దేవదేవుడు తనదైన బలాతిశయం చేత యేసును మృతులలో నుండి లేపాడు అన్నదే నేటి పునరుత్థాన దినం. ఇదే క్రైస్తవ నిరీక్షణ జీవితానికి గొప్పదైన పునాది. సమభావపు ఏకత్వం కలిగించే ఒక్కటే నిరీక్షణయందుండుటకు పిలువబడిన వారు ధన్యులు అంటుంది గ్రంథము. "నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక 'మరణములో నుండి జీవము లోనికి' దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"

# ఓటింగ్‌పై గల్ఫ్ దెబ్బ!

కేరళ పార్టీలకు
పశ్చిమాసియా సెగ

2.25 లక్షలకు పైగా
ప్రవాసీ ఓటర్లు

వారిలో అత్యధికులు
గల్ఫ్ దేశాల్లోన

50 అసెంబ్లీ స్థానాల్లో
నిర్ణాయక శక్తి

ఈసారి అత్యధికులు
ఓటింగ్‌కు దూరం

యుద్ధ పరిస్థితులు,
విమాన ధరలే కారణం




కేరళలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రవాస ఓటర్లు కీలక పాత్ర పోషిస్తుంటారు. వీరిలో అత్యధికులు గల్ఫ్ దేశాల్లో స్థిరపడ్డవారే. కన్నూర్ మొదలుకుని పాలక్కాడ్ దాకా కనీసం 50 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రవాసుల ఓట్లు నిర్ణాయకంగా మారుతుంటాయి. దాంతో ఎన్నికల వేళ పార్టీలన్నీ గల్ఫ్ ఓటర్లపై ప్రత్యేకంగా దృష్టి పెడతాయి. వారిని ఓటింగ్‌కు రప్పించేందుకు అన్నిరకాలుగా ప్రయత్నిస్తుంటాయి. కానీ ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గల్ఫ్ దేశాల్లోని మలయాళీలు ఈసారి ఓటేసేందుకు వచ్చే అవకాశాలు పెద్దగా కన్పించడం లేదు. ఇది పార్టీల విజయావకా శాలను గణనీయంగా ప్రభావితం చేయడం ఖాయమని భావిస్తున్నారు. కేరళలో అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలో ప్రతి ఎన్నికల్లోనూ గల్ఫ్ ఓటర్లది కీలక పాత్రగా ఉంటూ వస్తోంది. ఆ దేశాల్లో 2.25 లక్షల మంది దాకా ఓటర్లున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ వారిలో కనీసం 60 శాతం పైచిలుకు ఓటింగ్ నమోదవడం పరిపాటి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం దెబ్బతో ఈసారి మాత్రం పరిస్థితులన్నీ ప్రతికూలంగా మారిపోయాయి. గల్ఫ్ నుంచి భారత్‌కు విమాన సర్వీసులు బాగా తగ్గిపోయాయి. దీనికి తోడు టికెట్ల ధరలు చుక్కలనంటుతున్నాయి. రూ.8 వేల నుంచి 13 వేలలోపు ఉండే టికెట్లు ఏకంగా రూ.60 వేల దాకా ఎగబాకాయి! పైగా సెలవులు తీసుకుని వస్తే ఉద్యోగం ఊడే పరిస్థితి! దాంతో ఈసారి ఓటింగ్ కోసం వచ్చే మలయాళీల సంఖ్య బాగా తగ్గడం ఖాయంగా కనిపిస్తోంది. 10 శాతం ఓటింగ్ నమోదైనా గొప్పేనని భావిస్తున్నారు!

### మలబార్‌లో కీలకం

ఉత్తర కేరళ ప్రాంతంలో, ముఖ్యంగా మలబార్ ప్రాంతంలో ప్రవాసుల ఓట్లు కీలకంగా మారుతుంటాయి. ఇక్కడ వాటి సంఖ్య చాలా ఎక్కువగా ఉండటమే గాక అతి స్వల్ప మెజారిటీలు నమోదవుతుండటమే ఇందుకు కారణం. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పెరింతల్‌మన్న అసెంబ్లీ స్థానంలో కేవలం 38 ఓట్ల తేడాతో, కుట్టియాడిలో 333 ఓట్ల మెజారిటీతో ఫలితం తేలింది! తనూర్, త్రితల వంటి చోట్ల మెజారిటీ 5,000 ఓట్ల లోపే నమోదైంది. ఇలాంటి స్థానాల్లో ప్రవాసుల ఓట్లు వేలాదిగా ఉండటం విశేషం. కుట్టియాడి అసెంబ్లీ స్థానం పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా 16 వేల పైచిలుకు ప్రవాస ఓటర్లున్నారు!! నాదపురంలో 12,424 మంది, తిరూర్‌లో 8,601, కళ్లియసెరిలో 8,097 మంది ప్రవాస ఓటర్లున్నారు. స్వల్ప మెజారిటీలు నమోదయ్యే ఇలాంటి స్థానాల్లో ప్రవాసుల ఓట్లే నిర్ణాయకంగా ఉంటూ వస్తున్నాయి. కానీ ఈసారి వారు భారీ సంఖ్యలో స్వదేశానికి వచ్చి ఓటేసే పరిస్థితులు కన్పించకపోవడంతో పార్టీలు కూడా వారిపై ఆశలు వదులుకుంటున్నాయి. స్థానిక ఓట్లపైనే మరింతగా దృష్టి పెడుతూ గెలుపు వేటలో పడ్డాయి. గల్ఫ్ ఓటర్లపై గట్టి పట్టున్న విపక్ష యూడీఎఫ్ కూటమికి ఇది ఒకరకంగా ఎదురుదెబ్బేనని ఓవర్‌సీస్ ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ (ఓఐసీసీ) పశ్చిమాసియా కన్వీనర్ కె.టి.ఎ.మునీర్ అభిప్రాయపడ్డారు. "గల్ఫ్ దేశాల్లో స్థిరపడ్డ యూడీఎఫ్ కార్యకర్తల్లో 30 శాతం మంది, మద్దతుదారుల్లో 60 శాతం మంది ఈసారి ఓటింగ్‌కు రాలేకపోవచ్చు. విమాన టికెట్ల ధరలు నాలుగింతలు, అంతకుమించి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం" అంటూ ఆయన వాపోయారు. వారు గల్ఫ్ నుంచే ఓటేసేలా ఇ--ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటే తమకెంతో కలిసొచ్చేదని అభిప్రాయపడ్డారు.

# యుద్ధంపై రణభేరి!



రాత్రింబగళ్లు నిప్పులు కురుస్తున్నా భూగోళంపైనున్న జనారణ్యాలన్నీ నిశ్చలన చిత్రాలై నిర్లిప్తంగా ఉండిపోతున్నాయన్న నిరాశ సర్వత్రా ఆవరించిన తరుణంలో అమెరికా వ్యాప్తంగా శనివారం ఒక మానవ మహాసముద్రం పోటెత్తింది. దశాబ్దాలనాటి వియత్నాం యుద్ధ వ్యతిరేక ర్యాలీలను తలపిస్తూ, అంతకన్నా మరిన్ని రెట్లు ఎక్కువగా నగరాలు, పట్టణాలు, మారుమూల పల్లెలన్న వ్యత్యాసం లేకుండా-- అమెరికాలోని అన్ని వర్గాలూ ఏకమై 3,300 నిరసన ప్రదర్శనలు నిర్వహించి ముక్తకంఠంతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఖండించిన తీరు చరిత్రలో నిలిచిపోతుంది. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇంటా, బయటా తన అరాచకంతో ప్రజాస్వామ్యానికీ, మానవతకూ మహాపచారం చేస్తున్నారని ప్రదర్శకులు మండిపడ్డారంటే ఏడాది పాలనలో వారెంత విసిగిపోయారో అర్థమవుతుంది. ఖర్గ్ ద్వీపాన్ని బుగ్గి చేస్తానని, ఇరాన్ ఇంధన క్షేత్రాలకూ, విద్యుదుత్పాదన ప్లాంట్లకూ నిప్పెడతాననీ ట్రంప్ బెదిరిస్తున్న తరుణంలో 'నో కింగ్స్' పేరిట ఇంత పెద్దయెత్తున నిరసనలు ఎగిసిపడటం అసాధారణం. ఉత్తర ధ్రువప్రాంత అలస్కాలో కేవలం 3,000 మంది జనాభా నివసించే కోట్జెబు మొదలుకొని కరేబియన్ ద్వీపంలోని ప్యూర్టోరికో... న్యూయార్క్, వాషింగ్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో తదితర మహా నగరాల వరకూ ప్రదర్శకులు భారీయెత్తున పాల్గొనగా, యూరప్, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియాల్లో సైతం 'నో కింగ్స్' ర్యాలీలు జరిగాయి. 'నో కింగ్స్' ఒక్క ట్రంప్ పైన మాత్రమే కాదు... ఆయనకు అపరిమితమైన అధికా రాలు కట్టబెట్టిన, చట్టపరమైన రక్షణలిచ్చిన వ్యవస్థలన్నిటిపైనా మోగించిన రణభేరి. అధికారం అహంకరించినప్పుడూ, న్యాయం సైతం దానితో కుమ్మక్కయినప్పుడూ నడి వీధులే న్యాయస్థానాలవుతాయి. శనివారంనాటి నిరసనల సారాంశం అదే. రాచరిక, భూస్వామ్య వ్యవస్థలపై శతాబ్దాల క్రితం పోరాడి నిర్మించుకున్న ప్రజాస్వామ్యంలో వ్యవస్థలన్నీ కలిసి మరో 'రాజు'ను ప్రతిష్ఠించటానికి పూనుకోవడంపై 'నో కింగ్స్' ఒక తిరుగుబాటు. స్వదేశంలో నియంతగా మారిన పాలకుడు ప్రపంచానికి సైతం శాపంగా పరిణమించే ప్రమాదం ఉన్నదని ట్రంప్ పోకడలు చాటుతున్నాయి. నియంతృత్వం రాజ్యమేలేచోట అరాచకాలు పెరిగినప్పుడు మౌనప్రేక్షకులుగా మిగిలే సాధారణ జనంలో సైతం ఆలోచనలు రేకెత్తించడానికీ, కార్యోన్ముఖుల్ని చేయటానికీ ఈ నిరసనలు పుట్టు కొస్తాయి. రిపబ్లికన్‌ల ఆధిక్యతగల రాష్ట్రాలూ, 'మాగా' ఉద్యమ ప్రాబల్యంగల ప్రాంతాలూ సైతం ఈసారి నిరసనలతో హోరెత్తటం గమనించదగ్గది. జనహననం కోసం పశ్చిమాసియాకు ట్రంప్ తరలించిన మెరైన్ల తల్లులు కూడా ఇందులో పాల్గొన్నారు. నెలక్రితంతో పోలిస్తే... వారం రోజులుగా ఇరాన్ ప్రతిదాడుల సంఖ్య తగ్గిందనీ, రోజుకు 30 మించటం లేదనీ అంటున్నారు.

కానీ అవి నేరుగా లక్ష్యాన్ని గురి చూస్తున్నాయి. వ్యూహాత్మక ప్రాంతాల్లో ఇరాన్ ప్రయోగించిన క్షిపణిని ప్రత్యర్థి పక్షాలు నిలువరిస్తున్నా అది కిందపడుతూ పదుల బాంబులై పేలటం, జననష్టంతోపాటు ఆస్తి నష్టం తీసుకురావటం కనబడుతూనే ఉంది. ఎదురుదాడుల క్రమంలోనే అంచనాలు పదు నెక్కించుకుని, నిఘా కార్యకలాపాలను సమన్వయపరుచుకుని ఇరాన్ దళాలు వ్యవహ రిస్తున్నాయని ఇది తేటతెల్లం చేస్తోంది. గల్ఫ్ దేశాల్లో, ఇజ్రాయెల్‌లో లక్షలాదిమంది పౌరులు ఇప్పటికీ బాంబు షెల్టర్లలో తలదాచుకొనక తప్పని స్థితి ఉంది. ప్రత్యర్థి పక్షాల ప్రాంతాల్లో ఒకసారంటూ అస్థిర పరిస్థితుల్నీ, అభద్రతా భావాన్నీ తీసుకొచ్చాక దాడుల సంఖ్య గణించదగ్గది కాదు. గత జూన్‌లో 12 రోజుల అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత ఇరాన్ విశ్రమించలేదని తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజల జీవితాలనూ అస్తవ్యస్తం చేస్తోంది. వారి జీవికను దెబ్బతీస్తోంది. ఇరాన్‌పై యుద్ధం ఆపకుండా, హోర్ముజ్ జలసంధి మాత్రం ప్రశాంతంగా ఉండాలనీ, ఇంధన రవాణా నిరాటంకంగా జరగాలనీ ట్రంప్ కోరుకోవటం దురాశ. ఇంధన ధరలు మిన్నంటితే తన కొలువుకు ఎసరొస్తుందన్న ఏకైక భయంతోనే పశ్చిమాసియాలో ప్రస్తుతం ఆయన వేలాదిమంది మెరైన్లను మోహరించారు. అమెరికా ప్రజల అభీష్టమేమిటో తెలిసింది గనుక ఇకనైనా ట్రంప్ తన దుష్ట పోకడలకు స్వస్తి చెప్పాలి.

నేటి శుభోదయ

సోమవారం - 06 - ఏప్రిల్ - 2026

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు.

## అంతర్జాతీయ వేదికపై రెండవసారి..

పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక.

## ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక..

పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది.

## పుష్ప మూవీ తోనే సాధ్యం..

ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.

# బాహుబలి 2 ని టచ్ చేయడానికి ధురంధర్ పోరాటం?



రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన -ధురంధర్ 2: ది రివెంజ్- బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 1,500 కోట్ల మార్కును దాటి రికార్డుల వేటను కొనసాగిస్తోంది. అయితే భారతీయ సినిమా చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన బాహుబలి 2, దంగల్ వంటి చిత్రాల లైఫ్ టైమ్ కలెక్షన్లను చేరుకోవడానికి ఈ సినిమా ఇంకా కష్టపడాల్సి ఉంది. ప్రస్తుతం ఈ చిత్రం వసూళ్ల పరంగా నెమ్మదించినా.. ఫర్వాలేదనిపించే వసూళ్లతో ముందుకు సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం... ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్ 2' సరికొత్త చరిత్ర సృష్టించింది. దాదాపు తొమ్మిదేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉన్న -బాహుబలి 2- రికార్డును ఇది అధిగమించింది. అమెరికాలో బాహుబలి 2 సాధించిన 20.80 మిలియన్ డాలర్ల వసూళ్లను -ధురంధర్ 2- కేవలం రెండు వారాల్లోనే దాటేసి 24.39 మిలియన్ డాలర్ల పైచిలుకు వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఓవర్సీస్ మార్కెట్లో భారతీయ సినిమా సత్తాను చాటిన ఈ విజయం పరిశ్రమలో హాట్ టాపిక్గా మారింది. తన సినిమా రికార్డును ధురంధర్ 2 బ్రేక్ చేయడంపై -బాహుబలి- నటుడు రానా దగ్గుబాటి సానుకూలంగా స్పందించారు. రికార్డులు తిరగరాయడం పరిశ్రమ అభివృద్ధికి సంకేతమని రానా పేర్కొన్నారు. ఒక దశాబ్దం తర్వాత అయినా సరే ఈ స్థాయిలో వసూళ్లు రావడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. భారతీయ సినిమా సాధిస్తున్న ఈ విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మన కథలు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో అగ్రస్థానానికి చేరాలంటే ధురంధర్ 2 ముందు పెద్ద లక్ష్యాలే ఉన్నాయి. ఇది -పుష్ప 2- (రూ. 1742 కోట్లు) రికార్డును టచ్ చేయాల్సి ఉంది. తర్వాత బాహుబలి 2 (రూ. 1820 కోట్లు) రికార్డులను అధిగమించాలంటే ఇంకా సుమారు 320 కోట్ల రూపాయలు రాబట్టాలి. ఒకవేళ అమీర్ ఖాన్ దంగల్ సాధించిన రూ.2,070 కోట్లు ఆల్ టైమ్ రికార్డును సవాలు చేయాలంటే మరో 500 కోట్లకు పైగా వసూలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం థియేట్రికల్ రన్ నెమ్మదించిన నేపథ్యంలో ఈ లక్ష్యాలను చేరుకోవడం ఆసక్తికరంగా మారింది. స్థానిక కథలకు గ్లోబల్ అప్పీల్ ఉంటుందని రానా ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కొరియన్ సినిమాల తరహాలో భారతీయ దర్శకులు కూడా తమ సంస్కృతిని ప్రతిబింబించేలా అత్యుత్తమ సినిమాటిక్ లాంగ్వేజ్ను ఉపయోగించాలని రానా పిలుపునిచ్చారు. సినిమాలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా చరిత్రను కూడా ప్రతిబింబిస్తాయని మన స్థానిక కథల్లో ఉండే మానవీయ కోణమే ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని రానా వివరించారు.

# నభా నటేష్ అందాల తుఫాన్.. ఈసారి హాట్‌నెస్ పీక్‌లో!



తెలుగు తెరపై తనదైన ముద్ర వేసిన అందాల భామ నభా నటేష్, తాజాగా సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. బ్లాక్ కలర్ శారీలో తన హాట్ అందాలను ఆరబోస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. కొన్ని రోజుల తర్వాత రీ-ఎంట్రీ ఇచ్చిన ఈ 'ఇస్మార్ట్' పిల్లా, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉండటమే కాకుండా.. గ్లామర్ డోస్ పెంచి అభిమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. అసలు ఆ ఫోటోల విశేషాలేంటో చూద్దాం.

## బ్లాక్ శారీలో నభా మెరుపులు.. వైరల్ అవుతున్న ఫోటోలు:

నభా నటేష్ అంటేనే ఒక ఎనర్జీ. సినిమాల్లోనే కాదు, సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ బ్లాక్ కలర్ శారీలో అదిరిపోయే ఫోటోషూట్ చేసింది. తన నడుము ఒంపులు, ఎద అందాలు హైలెట్ అయ్యేలా ఆమె ఇచ్చిన బోల్డ్ స్టిల్స్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. "బ్లాక్ బ్యూటీ అంటే నీవే నభా" అంటూ కామెంట్స్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

## నన్ను దోచుకుందువటే నుండి ఇస్మార్ట్ శంకర్ వరకు:

కన్నడ సోయగం అయిన నభా, 2018లో 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఆమె దశను మార్చేసింది. ఆ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ, మాస్ లుక్‌లో నభా చేసిన హంగామా అంతా ఇంతా కాదు. ఇక ఆ ఒక్క సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ అయిపోయిన ఈ బ్యూటీ, వరుసగా క్రేజీ ఆఫర్లను దక్కించుకుని తెలుగు ప్రేక్షకుల ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.

## ప్రమాదం నుంచి కోలుకుని.. అదిరిపోయే రీ-ఎంట్రీ:

కెరీర్ ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలోనే నభాకు ఒక చిన్న యాక్సిడెంట్ జరిగింది. దీనివల్ల ఆమె కొంతకాలం పాటు సినిమాలకు బ్రేక్ ఇచ్చి బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. ఆ గ్యాప్ తర్వాత మళ్ళీ ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇటీవల ప్రియదర్శి సరసన 'డార్లింగ్' చిత్రంతో పలకరించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. అయినప్పటికీ నభా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఆమె చేతిలో మూడు భారీ ప్రాజెక్టులు ఉండటం విశేషం.

## స్వయంభు, నాగబంధంతో మళ్ళీ ఫామ్‌లోకి:



ప్రస్తుతం నభా నటేష్ 'స్వయంభు', 'నాగబంధం' మరియు 'ట్రైసన్ నాయుడు' వంటి విభిన్నమైన చిత్రాల్లో నటిస్తోంది. ఈ సినిమాలు ఆమె కెరీర్‌కు చాలా కీలకం కానున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్ డ్రామాగా వస్తున్న స్వయంభుపై భారీ అంచనాలు ఉన్నాయి.ఇక ఈ సినిమాల్లో కనీసం రెండు హిట్టయినా నభా రేంజ్ మళ్ళీ టాప్ ప్లేస్‌కు వెళ్లడం ఖాయం. అటు గ్లామర్ పరంగా, ఇటు నటన పరంగా తనను తాను నిరూపించుకోవడానికి నభా గట్టిగానే ప్రయత్నిస్తోంది.

## ముగింపు: ఇస్మార్ట్ పిల్లా ఈజ్ బ్యాక్:



యాక్సిడెంట్ వంటి కష్టాలను దాటుకుని మళ్ళీ వెండితెరపై మెరవడానికి నభా చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తన గ్లామర్‌తో కుర్రాళ్ల మనసు గెలుచుకుంటూనే, మరోవైపు వైవిధ్యమైన పాత్రలతో మెప్పించడానికి సిద్ధమవుతోంది. మరి రాబోయే సినిమాలతో ఈ అందాల భామ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో వేచి చూడాలి. ఏది ఏమైనా, తన హాట్ ఫోటోలతో నభా మరోసారి సోషల్ మీడియా క్వీన్ అని నిరూపించుకుంది.

# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!



సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం..





## వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్:


రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది.



## రత్తాలు క్రేజ్.. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్:

తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది.

## ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం:




రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం.

## సోషల్ మీడియా క్వీన్:

మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.

# దేశీ నైట్స్.. లుక్స్ తో చంపేస్తున్న బాలయ్య బ్యూటీ!



సమయం దొరికితే చాలు వెకేషన్స్ అంటూ ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్స్ అటు డే టైం లోనే కాకుండా ఇటు నైట్ టైమ్స్ లో కూడా నగర అందాలను చూస్తూ.. ఆస్వాదిస్తూ గ్లామర్ తో అభిమానులను కూడా అలరిస్తున్నారు. ఈ క్రమంలోనే బాల్కనీలో పౌర్ణమి వెన్నెలలో చల్లని గాలులకు మరింత హీట్ పుట్టించేలా అందంగా ముస్తాబయి అందరి మనసులు దోచుకుంటోంది ప్రముఖ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. మెరూన్ రెడ్ కలర్ చీర కట్టి అందాలు ఆరబోస్తూ.. బాల్కనీలో నగర అందాలను ఆస్వాదిస్తూ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పైగా ఈ ఫోటోలకు దేశీ లుక్స్ అంటూ జోడించిన క్యాప్షన్ విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక ఈ మధ్యకాలంలో ఎక్కువగా గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రగ్యా జైస్వాల్ మరొకసారి మేడ మీద నుంచి అందాలు ఆరబోయడంతో అభిమానులు ఈమె అందానికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. ప్రగ్యా జైస్వాల్ అందం చూసి అభిమానులు ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్ చేస్తూ ఆమెపై తమ ప్రేమను పంచుకుంటున్నారు. మొత్తానికైతే ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రగ్యా జైస్వాల్ మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్ లో చదివింది. అలాగే సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న రోజుల్లోనే వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయవంతమైన మోడల్గా ఎదిగింది. కళా, సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి గానూ 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృతిక్ పురస్కారం కూడా లభించింది. 2008లో సెమినా మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ టైటిల్స్ ను సొంతం చేసుకుంది . అంతేకాదు డాబర్ వాటిక , మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, రిలయన్స్ డిజిటల్ ఎక్స్పిబి వంటి ఎన్నో పాపులర్ బ్రాండ్స్ కి అంబాసిడర్ గా కూడా చేసింది. అలా పాపులారిటీ సొంతం చేసుకున్న ప్రగ్యా జైస్వాల్ తొలిసారి 2014లో తెలుగు, తమిళ్ ద్విభాష చిత్రమైన డేగాలో అవకాశం అందుకుంది. ఆ తర్వాత టిట్టు ఎంబీఏ అనే హిందీ సినిమాతో బాలీవుడ్లోకి అడుగుపెట్టిన ఈమె 2015లో తెలుగులో వచ్చిన మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమాతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆ తర్వాత క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాలో నటించింది. ఈ సినిమాతో మంచి పేరు కూడా సొంతం చేసుకుంది. నిజానికి క్రిష్ గతంలో తీసిన గబ్బర్ ఈజ్ బ్యాక్ అనే సినిమాలో పాత్ర కోసం ఆడిషన్ ఇచ్చింది. కానీ ఆ పాత్ర ఆమెకు లభించలేదు. అందుకే క్రిష్ తన తదుపరి చిత్రంలో ఈమెకు అవకాశం కల్పించారు. ఇక అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈమె.. ఇప్పుడు మళ్లీ స్టార్ హోదాను దక్కించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .